

# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



శనివారం 28 డిసెంబర్ 2024


### యువతి, యువకులకు

## పలు రంగాలలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు

**రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..**



రాయచోటి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని యువతి, యువకులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, SEEDAP వారి ఆధ్వర్యంలో పలు రంగాలలో ఉపాధి అవకాశాలను అందించడానికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, నారా లోకేష్ సారథ్యంలో నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా యువత నైపుణ్యం పెంపొందించి, పరిశ్రమ అవసరాలకు సరిపడే నైపుణ్యం పెంపొందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను అభ్యర్థులకు ఉచితంగా అందించడం జరుగుతుంది. శిక్షణా సమయంలో కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, రవాణా సదుపాయాలు, ఉద్యోగానికి కావాల్సిన శిక్షణ అందిస్తారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాల కొరకు ఎన్ఎస్‌డిసి ద్వారా సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. అభ్యర్థులకు 3 నెలల పాటు శిక్షణ అందిస్తారు. యువతి యువకులు వారి బయోడేటాను రాయచోటి పట్టణంలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యాలయంలో అందజేసి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, యువతకు పిలుపునిచ్చారు.

## సర్వే పనులను ఆకస్మిక తనిఖీ



పీలేరు డిసెంబర్ 27 ప్రభాతవార్త :

మండలంలోని జాండ్ల గ్రామ పంచాయతీలో జరుగుతున్న భూ హక్కు భూరక్ష సర్వే పనులను జిల్లా పంచాయతీల అధికారి బాలకృష్ణా రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం మండలంలోని, జాండ్ల గ్రామ పరిధిలో ఉన్న చీరప్పరెడ్డిగారిపల్లి, మూరేవాండ్ల పల్లెల్లో జరుగుతున్న శాశ్వత భూ హక్కు, భూరక్ష సర్వే కార్యక్రమాలను డిపిఓ ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వేలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, విఆర్ఓ, సర్వేయర్ లకు తగిన సూచనలు, సలహాలు జారీ చేశారు. అలాగే గ్రామస్తులను కలిసి తాగునీరు, పారిశుద్ధ్య, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బందికి స్వామిత్వ సర్వేను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల విస్తరణ అధికారి లతీఫ్ ఖాన్, జాండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ నీలిమ, పంచాయతీ కార్యదర్శులు సిగభతుల్లా, నవీన, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### గల్ఫ్‌దేశాలకు వెళ్లిన వారికి

# ఇబ్బందులు లేకుండా ఏజెంట్లు చూడాలి

కడప క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

ఉపాధి నిమిత్తం గల్ఫ్ ఇతర దేశాలకు పంపడంలో ట్రావెల్ ఏజెంట్ల పాత్ర కీలకమని, వారికి ఇలాంటి ఇబ్బందులు రాకుండా వారి బాగోగులు తెలుసుకుంటుండాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీసు హాలులో విదేశీ వ్యవహారాల శాఖ ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రంట్స్, హైదరాబాదు ఆధ్వర్యంలో గుర్తింపు పొందిని రిజిస్టర్డ్ ట్రావెల్ ఏజెంట్లు ఆన్ రిజిస్టర్డ ట్రావెల్ ఏజెంట్ల అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో ఉపాధి పేరిట పలువురిని అక్రమ పద్ధతుల్లో ఆయా దేశాలకు పంపడం చట్ట రీత్యా నేరమని జిల్లా ఎస్పీ సూచించారు. ఉపాధి నిమిత్తం వెళ్లే మహిళలు, పురుషులు అప్రమత్తంగా ఉంటూ సరైన వీసా, ఇతర డాక్యుమెంట్లతో వెళ్లాలని ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏజెంట్లను మాత్రమే సంప్రదించాలని, పనిచేసే దేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా త్వరితగతిన పరిష్కరించేందుకు సకాలంలో జీతభత్యాలు, మెడికల్ ఇన్సూరెన్స్, మెటర్నిటీ, కుటుంబ వైద్య సౌకర్యం, ప్రమాద బీమా లాంటివి అందుబాటులో ఉంటాయన్నారు. ఇటీవల కాలంలో ఉపాధి పేరిట డబ్బులు తీసుకొని కొందరు విజిట్ వీసాపై పంపడం వివాహాల పేరిట మహిళలను విదేశాలకు పంపడం ముందుగా చెప్పిన మేరకు వారికి ఉద్యోగం, జీతం ఇవ్వకపోవడం జరుగుతున్నట్లు సోషల్ మీడియాలో పలువురు బాధితులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఏజెంట్ల ద్వారా విదేశాలకు వెళ్లిన వారు క్షేమంగా ఉన్నప్పుడు ఎవరికీ ఇబ్బంది ఉండదనేది గ్రహించాలని సూచించారు. నేరం జరగనంత వరకు ఎవరికి ఇబ్బంది ఉండదని చట్ట ఉల్లంఘన జరిగిన తరువాత చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన భారతీయ చట్టాల మేరకు మానవ అక్రమ రవాణాకు పాల్పడితే బీఎన్ఎస్ 143 యాక్ట్ కింద నేరం రుజువైతే 7 సంవత్సరాల నుంచి జీవిత కాలం శిక్షకు గురవుతారన్నారు. పీఓఈ అధికారి అంగర రవి కుమార్ మాట్లాడుతూ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సురక్షిత, సక్రమ వలసలను ప్రజలకు చేరువ చేసేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమం ఎస్పీ ఇలాంటి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లాలనుకునే ఔత్సాహికులు కేవలం రిజిస్టర్, లైసెన్స్ పొందిన ఏజెంట్లను ఆశ్రయించాలని సూచించారు. గుర్తింపు పొందిన ఏజెంట్ల ద్వారా వెళ్లి మోసపోయిన వారు పోలీసులు లేదా సమీపంలోని పీఓఈ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ముఖ్యంగా మహిళలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడే రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలను సంప్రదించాలని తెలిపారు. రిజిస్టర్డ్ రిక్రూటింగ్ ఇమిగ్రేషన్ యాక్ట్ 1983 మేరకు నడుచుకోవాలన్నారు. ఎవరైనా గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకుంటే ప్రభుత్వ లైసెన్స్ ఏజెన్సీల ద్వారా మాత్రమే వీసా తీసుకోవాలని ఏవైనా సమ చారాన్ని, ఇబ్బందులు ఎదురైనా అత్యవసరమైన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబరు 1800113090 లేదా 011-26885021 నెంబర్లకు కాల్ చేయవచ్చున్నారు. ఇటీవల కాలంలో కంబోడియా, లావోస్, మయన్మార్ దేశాల్లో సైబర్ మోసాల్లో అమాయకులను అధిక జీతాలు, అలవెన్సులు పేరిట మోసం చేసిన ఉదంతాన్ని వివరించి అప్రమత్తం చేశారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రకాష్‌బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రెడ్డప్ప, జిల్లాలోని రిజిస్టర్డ్ అన్ రిజిస్టర్డ్ ఏజెంట్లు పోలీసు అధికారులు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.






### ఎంపీడీవో పై దాడి చేసిన వారిని

# కఠినంగా శిక్షించాలి

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపీడీవో పై వైసీపీ నాయకులు దాడి చేయడం మంచిది కాదని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం గాలివీడు మండలం, ఎంపీడీవో పై కొంతమంది వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...చిన్న చిన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోకుండా ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం వల్ల అధికారు, ప్రజలు వైసీపీకి మంచి గుణపాఠం చెప్పారన్నారు. గతంలో వైసిపి వారు చేసే అరాచకాలు అక్రమాలకు ప్రభుత్వ అధికారులు భయాందోళనకు గురి అయ్యేవారని దీంతో వైసీపీని నామరూపాలు లేకుండా తుడిచి వేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తన పార్టీకి జరిగిన ఘోర పరాజయాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులపై దాడులను పూర్తిగా మానుకోవాలన్నారు. ఎంపీడీవో పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## నాటు తుపాకీ కాల్పుల్లో ఒకరు అరెస్టు

### నాటు తుపాకితో పాటు మందు సామాగ్రి స్వాధీనం



రాయచోటి డిసెంబర్ 27 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు, రాయచోటి డియస్పీ యం.ఆర్. క్రిష్ణ మోహన్ పర్యవేక్షణలో రాయచోటి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. చంద్ర శేఖర్ అధ్వర్యంలో రాయచోటి పోలీస్ స్టేషన్ యస్.ఐలు జె.నరసింహారెడ్డి మరియు అబ్దుల్ జహీర్, శ్రీనివాస నాయక్ లు తమ సిబ్బందితో కలిసి 22.12.2024వ తేదిన తెల్లవారుజామున కాటిమాయకుంట గ్రామ సమీపాన గల గుట్టల వద్ద జరిగిన కాల్పుల విషయం పైన ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి విచారణ చేస్తూ, గ్రామంలో సోదాలు నిర్వహిస్తూ, అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మురం చేయగా శుక్రవారం సాయంత్రం 04.00 గంటలకు పైన తెలిపిన కాల్పుల కేసులో ముద్దాయి మాధవరం గురిగివాండ్లపల్లికి చెందిన ముడి రమణప్ప నాయుడు(59) అను అతనిని పంచాయతిదారుల సమక్షంలో రాయచోటి టౌన్ నందు అరెస్ట్ చేసి, అనంతరం అతని స్వాధీనంలో ఉండిన ఒక నాటు తుపాకిని మరియు దానిలో వాడి మూడు రకాల గుండ్లను మరియు నల్ల మందును స్వాదీనం చేసుకున్నామని మీడియా సమావేశంలో రాయచోటి అర్బన్ సీఐ చంద్రశేఖర్ మరియు ఎస్ఐ నరసింహారెడ్డిలు తెలిపారు పై కేసులో క్లూస్ కనిపెట్టడానికి, ముద్దాయిని అరెస్ట్ చేసి అతని నుండి పైన తెలిపిన నాటు తుపాకి మరియు దానిలో వాడే మందు గుండును స్వాదీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన రాయచోటి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. చంద్రశేఖర్ మరియు యస్.ఐ లు జె. నరసింహా రెడ్డి మరియు అబ్దుల్ జహీర్, శ్రీనివాస నాయక్ మరియు సిబ్బందిని, అన్నమయ్య జిల్లా యస్పి అభినందించినట్లు తెలపడమైంది.

# విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలి





పులివెందుల, డిసెంబరు 27, ప్రభాతవార్త :

ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను సత్వరమే తగ్గించాలని, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచినందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందించే కార్యక్రమాన్ని వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు నేపథ్యంలో పులివెందులలో శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి 7 నెలల్లో ప్రజలపై రూ.15వేల కోట్లు భారం మోపారన్నారు. విద్యుత్ డిస్కమ్ లకు రాయితీలు ఇస్తే కరెంటు చార్జీలు తగ్గించవచ్చు అన్నారు. చంద్రబాబు నాయుడు గత పాలనలో డిస్కమ్ లకు రూ.13వేల కోట్లు మాత్రమే రాయితీలు ఇచ్చారని, అదే వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రూ.45 వేల కోట్లు డిస్కమ్ లకు రాయితీ ఇచ్చారన్నారు. అధికారం కోసం బాబు.. ప్రజలను దేవుళ్ళు అని, అధికారం వచ్చాక దయ్యాలు అంటున్నాడన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఇష్టానురీతిగా హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు, ఎనిమిది నెలలవుతున్నా ఒక సంక్షేమ పథకం కూడా ఇప్పటికీ అమలు కాలేదన్నారు. విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్మెంట్, వసతి దీవెన, విద్యా దీవేన ఇవ్వకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని అందుకే విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ వచ్చే జనవరి మూడో తేదీ నిరసనలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్యశ్రీ , రైతు భరోసా, మహిళలకు రూ.18 వేలు రాలేదు , ఏడు మాసాలలో రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చినా హామీలు నెరవేర్చలేదు అని ఎద్దేవా చేశారు. సత్తా లేదు, నిజాయితీ లేదు, ఇచ్చిన హామీలు ఏవి కూడా బాబుకు అమలు చేయడం చేతకాదని ప్రజలకు అర్థమైంది అన్నారు. ఇంత తక్కువ కాలంలోనే అసమ్మతి వచ్చిన ప్రభుత్వము గా కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచి పోయింది అన్నారు. రైతులకు మీటర్లు బిగిస్తే నిరసనలు చేసి ,ఇప్పుడు మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారం లో పంటల బీమాకు ఈక్రాప్ అవసరం లేదని చెప్పి ఇప్పుడు ఈ క్రాఫ్ చేస్తేనే బీమా ఇస్తామంటున్నారని అన్నారు. మహిళలకు 15వేల రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే ఆమలు చేశారన్నారు. మరోసారి చంద్రబాబు నాయుడు కపట మాటలకు మోసపోమాయం అని ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు తీరు మార్చుకోవాలని లేకపోతే ప్రజల కోపాగ్ని జ్వాలలకు గురికావడం ఖచ్చితమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , కౌన్సిలర్లు కిషోర్, భార్గవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జన సంద్రోహంగా మారిన ప్రధాన రోడ్లు :** కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతం అయింది. ఉదయం నుంచే వర్షాన్ని లెక్కచేయకుండా భారీ ఎత్తున వైకాపా శ్రేణులు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఎక్కడ చూసినా వైకాపా జెండాలతో రెపరెపలాడించారు. డప్పు వాయిద్యాల మధ్య బోలే వార్డుమీదుగా జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ నృత్యాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీ నందు మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. దారి పొడుగునా ప్రజలకు అభివాదం చేస్తూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్థానిక వైకాపా నాయకుల, కార్యకర్తలతో కలిసి అడుగు వేశారు. పాత ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబకపల్లి రోడ్డు లోని విద్యుత్ శాఖ కార్యాలయానికి చేరుకుని అక్కడ విద్యుత్ అధికారికి వినతిపత్రం అందజేశారు.

## నీటి పారుదలశాఖ సీఈకి సమస్యలు వివరించిన ఎల్ఎస్‌పీ డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి



బద్వేలు,డిసెంబర్ 27,ప్రభాతవార్త :

నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులును ఎల్ఎస్‌పీ డ్యాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి కలిసి సమస్యలు వివరించారు. శుక్రవారం నీటి పారుదల శాఖ కార్యాలయంలో వెంకటరమణారెడ్డి ఆ శాఖాధికారులను కలిసి గతంలో ఆగిపోయిన పనులను పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక నిధుల ద్వారా యుద్ద ప్రాతిపదికన పనులు చేయాలని కోరారు. అలాగే ఆయకట్టు సరిగా లేకపోవడం వలన డ్యాముకు వస్తున్న నీరు వృధాగా పోతున్నాయని, వాటిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గతంలో కొంతమంది రైతులు స్వార్థంకోసం వారి పొలాలకు నీరు వచ్చేందుకు అనువుగా మార్చుకుని ఉన్న చిన్న గేట్లను మాయం చేశారు. వారిపై కూడా చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్‌కు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పంటలు సాగు చేసుకునేందుకు సకాలంలో వారికి నీరు అందించేలా కృషిచేస్తామని పేర్కొన్నారు. అనంతరం చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈయనతో పాటు ఎస్ ఈ వెంకటరామయ్యను, డిఈ వేణుగోపాల్‌రెడ్డిలను సత్కరించారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలిసారి అధికారులను కలిసి రైతుల సమస్యలు విన్నవించడంతో పాటు పలు అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిపారు. అధికారులను కలిసినవారిలో నాయకులు మేరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, గోడు రమణారెడ్డి, అమర్‌నాధ్‌రెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, మణ్యం సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జమాయత్ భూములను కాపాడండి

కలకడ డిసెంబర్ 27 ప్రభాతవార్త :

జమాయత్ భూములను కాపాడాలని తహసిల్దారు ఫణి కుమార్ కు కలకడ గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రమైన కలకడ సమీపంలోని గుర్రంకొండ రోడ్డులో సర్వే నంబరు163,164 నందు సుమారు 40 సంవత్సరాల క్రితం మసీదుల అభివృద్ధి కోసం ఆర్థిక వనరుల సమకూర్చుకునేందుకు కలకడ గ్రామ ప్రజలు అందరూ కలిసి చందాలతో ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ క్రమంలో అప్పట్లో ఉన్న జమాయత్ అప్పటి కమిటీ సభ్యులు మరియు అమ్మినవారు మృతి చెందినట్లు గ్రామస్తులు విన్నవించారు. ఈ నేపథ్యంలో వారి వారసులు ఆరుగురు ఐదు ఎకరాల భూమి పూర్తిగా మాదే అంటూ మోసం చేస్తున్నట్లు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్‌కు జమాయెత్ తరఫున కలకడలో ఉన్న అన్ని మసీదుల పెద్దలు మరియు గ్రామ పెద్దలు కలసి గుర్రంకొండ రోడ్‌లో ఉన్న 5 ఎకరాల భూమిని అన్యాక్రాంతం కాకుండా ఇతరులకు విక్రయించకుండా ఆ భూమిని మసీదుల అభివృద్ధి కొరకు గ్రామ పెద్దలు గతంలో కేటాయించినట్లుగా మసీదులు అభివృద్ధికి కేటాయించాలని తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా ఆ భూమిని పరిశీలించి మసీదుల అభివృద్ధికి కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని తహశీల్దార్ కు విన్నవించుకున్నట్లు తెలిపారు ఇందుకు స్పందించిన తహసిల్దారు ఫణి కుమార్ మాట్లాడుతూ ఈ భూమి విషయంగా అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టిలో ఉందని వారి ఆదేశాల మేరకు నూతన నివేదికలు పంపి గుర్రంకొండ రోడ్డులో ఉన్న 5 ఎకరాల భూమిని పరిశీలించి సర్వే చేయించి అందులో ఉన్న అగ్రిమెంట్లను విక్రయ పత్రాలను పరిశీలించి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి కలకడ గ్రామస్తుల ముస్లిం మైనార్టీలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకడ మసీదుల పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గృహాలు తొలగింపునకు పైరవీలు

**- లబోదిబోమంటున్న బాధితులు**

సిద్దవటం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

సిద్దవటం జ్యోతి గ్రామానికి వెళ్లే రహదారి ఇరువైపులా ఉన్న పంట పొలాల భూముల రేట్లు విపరీతంగా పెరగడంతో ప్లాట్లు బిజినెస్ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు కొనుగోలు చేసి భూములు చదును చేస్తున్నారు. మండలంలోని జ్యోతి గ్రామానికి వెళ్లే రహదారి సిద్దవటం, రెవెన్యూ సర్వే నెంబర్ 54, 378లో పంట పొలాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులు కొనుగోలు చేసి జేసీబీ యంత్రాలతో చదును చేస్తున్నారు. భూములు ఆనుకొని కొంత మంది నిరుపేదలు గత 40 సంవత్సరాలుగా గృహాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు గృహాలు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆ ప్రాంత గృహ నిర్వాహకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా గృహాలు నిర్మించుకొని నిరుపేదలైన మేము జీవనం సాగిస్తున్నామని కొంత మంది భూములు కొనుగోలు చేసి మీ గృహాలు మా సర్వే నెంబర్‌లో ఉన్నాయంటూ తొలగిస్తామని చెబుతున్నారని మా గృహాలకు సంబంధించి అన్ని పత్రాలు ఉన్నాయని అధికారులు పరిశీలించి మా నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలతను వివరణ కోరగా గృహాలు తొలగింపు అనే విషయం నా దృష్టికి రాలేదని ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి బాధితులకు అండగా ఉంటామన్నారు.



### ఈనెల 30 నుంచి 8 వరకు

## పోలీసు రిక్రూట్‌మెంట్ పీఈటటీ, పీఎంటీ పరీక్షలు



కడప క్రైం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

ఉమ్మడి కడప జిల్లాకు చెందిన కానిస్టేబుల్ ఉద్యోగ నియామకానికి సంబంధించిన పీఈటీ, పీఎంటీ స్క్రీనింగ్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పలు ముఖ్య సూచనలు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం(డీటీసీ)లో ఈనెల 30వ తేదీ నుంచి 2025 జనవరి 8 వరకు పీఎంటీ, పీఈటీ పరీక్షలు జరుగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులకు హాజరవ్వాల్సిన తేదీ, సమయం సంబంధిత హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగిందన్నారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, 2 సెట్లు జిరాక్స్ కాపీలు అటెస్ట్ చేసినవి తీసుకురావాలన్నారు. రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ వచ్చిన తరువాత జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం, క్రీమిలేయర్ ధ్రువీకరణ పత్రం అభ్యర్థులు తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎస్పీ సూచించారు. 4వ తరగతి నుంచి పది వరకు స్టడీ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ఒక వేళ అభ్యర్థులు ప్రైవేటుగా చదివి ఉంటే నోటిఫికేషన్ తరువాత జారీ చేయబడ్డ రెసిడెన్స్ సర్టిఫికెట్‌ను తీసుకురావాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

## అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులే

**పెండ్లిమర్రి, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



మండలంలోని ఉపాధి హామీ పథకం కింద సామాజిక తనిఖీ ప్రజా వేదిక శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో గ్రామ పంచాయతీ వారీగా ఉపాధి హామీ పనులలో భాగంగా సామాజిక తనిఖీ నిర్వహించారు. 19 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద జరిగిన వాటిపై బహిరంగ సభ నిర్వహించి ఆర్టికల్చర్ తదితర వాటి గురించి గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై రికవరీ చేయడం జరిగింది. ఉపాధి హామీలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అలాగే సామాజిక తనిఖీలో జిల్లా విజిలెన్స్ అధికారి, ఏపీడీ సోమశేఖర్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఏపీవో ఉపాధి హామీ సిబ్బంది, అధికారులు, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపి నూతన అధ్యక్షునిగా పోకల శ్రీకాంత్ రెడ్డి

**ఖాజీపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**



ఖాజీపేట మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా పోకల శ్రీకాంత్ రెడ్డిని నియమించినట్లు భాజాపా జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి ప్రకటించారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో భాజాపాలోని 25మంది క్రియాశీల సభ్యులు మరియు 27మంది బూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిధులుగా బిజెపి కడప జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాధ్ రెడ్డి, బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు విజయ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవిలు హాజరయ్యారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి మాట్లాడుతూ భాజాపాను పటిష్ట పరచేందుకు యువకుడు, ఉత్సాహవంతులు అయిన శ్రీకాంత్ రెడ్డిని ఎన్నుకున్నామని ఆయన సారధ్యంలో మండలంలో భాజాపా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అజయ్, పోలింగ్ ఆఫీసర్ రాజమోహన్ రెడ్డి, బిజెపి క్రియాశీల సభ్యులు బీరం లక్ష్మిరెడ్డి, జి.గంగిరెడ్డి. పి.అమరావతి, అబ్బిరెడ్డి, జి.చంద్రారెడ్డి, శ్రీకాంత్, పద్మావతి, నాగార్జున రెడ్డి, సుబ్బరాయుడు, హరి భాస్కర్ రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు అమరావతి, అబ్బిరెడ్డి, తిప్పారెడ్డి, గిరినాధ్ రెడ్డి, సంగటి శివశంకర్ రెడ్డి, బి.తేజేశ్వర్ రెడ్డి, బి.శివలక్ష్మి, జి.చంద్రారెడ్డి, ఎం.శివారెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ ఒప్పందాల వలననే చార్జీల భారం

**చాపాడు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**



వైకాపా ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంపై తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలననే విద్యుత్ చార్జీల భారం తప్పడం లేదని టిడిపి అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రాలలో వైఎస్ఆర్‌సీపీ చేపడుతున్న ధర్నాలు, ర్యాలీలు అర్థవంతమైనవి కావని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కమీషన్ల కోసం కక్కుర్తితో సామాన్యులపై 1.30 లక్షల కోట్లు భారం పడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసి సామాన్య ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు.

## పశువుల షెడ్లను పూర్తి చేయాలి

**దువ్వూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**



మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 25పశువుల షెడ్లు మంజూరు అయ్యాయని వాటిని సకాలంలో పూర్తి చేయాలని ఉపాధి హామీ ఏపీడీ సబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం కానగూడూరు గ్రామ సచివాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా ఉంచాలన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆరోపణలు రావడంతో వాటిపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా కానగూడూరు గ్రామంలో పీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ వసంతకుమార్, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మనేరాం పల్లెలో రెవెన్యూ సదస్సు

**దువ్వూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మనేరాంపల్లెలోని రెవెన్యూ గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ ఇక్బాల్ బాష ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశామని వీటిని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సదస్సులో రైతుల నుండి సుమారు 6ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సదస్సులో డిప్యూటి తహసీల్దార్‌లు కరీముల్లా, వేణుగోపాల్, ఆర్ఐ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహాగర్జన పోస్టర్ల ఆవిష్కరణ

**రామసముద్రం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన రామసముద్రంలో శుక్రవారం టిటిడి కళ్యాణమండపంలో నిర్వహించిన మాలల మహాగర్జన పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు క్రిష్ణప్ప మాట్లాడుతూ ఈనెల 30 స్థానికబిఎంఎస్ క్లబ్‌లో నిర్వహించే మాలమహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏబిసిడి వర్గీకరణ, రాజ్యాంగపరంగా పార్లమెంటులో ఆమోదం పొందాలని కోరారు. ఆర్టికల్ 341 ప్రకారం ఏబిసిడి వర్గీకరణచేయాలని కులగణన జరగాలని క్రిమిలేయర్ రద్దు చేయాలని అన్నారు. అనంతరం పోస్టర్ల ఆవిష్కరణచేశారు. ఈ కార్యక్రమకంలో నారాయణస్వామి, బాలాజి, నరసింహులు, గంగప్ప, నాగరాజు, రమణ, చంద్రహాస్, నాగరాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లెలో ఆశావర్కర్‌పై దాడి

**నిమ్మనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లెలో ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న తన భర్త దాడిచేసినట్లు బాధితురాలు లలితమ్మ శుక్రవారం తెలిపింది. రాచవేటివారిపల్లె దళితవాడకు చెందిన వేణుగోపాల్ భార్య లలితమ్మను పట్టించుకోకుండా మరో మహిళతో చనువుగా ఉంటున్నాడు. పిల్లలు, కుటుంబ అవసరాలు చూడడం లేదని ఆమె భర్తను నిలదీసింది. దీంతో ఆగ్రహించి ఆయన ఆమెను విచక్షణారహితంగా కొట్టినట్లు లలితమ్మ వాపోయింది.

## బొమ్మనచెరువులో రెవెన్యూ సదస్సు

**మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

మదనపల్లె రూరల్ మండలం బొమ్మనచెరువులో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు టిడిపి నాయకులు, ఉపసర్పంచ్ నందకుమార్ రైతుకు సంబంధించిన పాసుపుస్తకాలు, ఇతర భూ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. భూముల ఫ్రీహోల్డ్ విషయంలో రైతులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు సమన్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఫ్రీహోల్డ్‌కు సంబంధించిన భూములు బ్యాన్‌లో ఉండడం వల్ల సమస్యగా మారిందని తెలిపారు. బ్యాన్ ఎత్తిన వెంటనే సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ర్యాలీని జయప్రదం చేయండి

**మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**




పట్టణంలో శనివారం ఎస్ఎఫ్ఐ అన్నమయ్యజిల్లా ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ సర్వేపల్లె తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 28న జ్ఞానాంభిక మైదానం నుంచి ర్యాలీ ప్రదర్శన ప్రారంభమై మెట్రో సర్కిల్ మీదుగా జీఆర్‌టి పాఠశాల ప్రాంగంణం వరకు నిర్వహించి బహిరంగసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ అగ్రనాయకత్వం అఖిల భారత అధ్యక్షులు విపి.సానూ, ఎస్‌కెయూనివర్శిటి రిటైర్డు వీసికే వెంకట్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు పరమేష్ బహిరంగసభలో పాల్గొని మాట్లాడుతారన్నారు. 29న 20మండలాల నుంచి ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు జయబాబు, అప్రీద్, ప్రేమకుమార్, షఫి తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక నిపుణుడు

**మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

మాజీ ప్రధాని దివంగతనేత డాక్టర్ మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక నిపుణుడు అని రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఆయన టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ ఆర్థికమంత్రిగా, ప్రధానిగా దేశానికి చేసిన సేవలను ఎన్నటికి మరువరానివన్నారు. ఆర్థికమంత్రిగా దేశాన్ని ఓ కొత్త దిశవైపు నడిపించిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రధానిగా పదేళ్ళపాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయన్నారు. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్‌సింగ్‌దే అన్నారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్, శంకర్, శ్రీనివాసులు, రెడ్డప్ప, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**కురబలకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాలోనే గాలివీడు ఎంపిడిఓ జవహార్‌బాబుపై శుక్రవారం జరిగిన దాడికి కురబలకోట ఎంపిడిఓ సిబ్బంది నిరసన వ్యక్తపరిచారు. అక్కడి ఎంపిడిఓ జవహార్‌బాబు ఎంపిపి గది తాళాలు ఇవ్వనందుకు అక్కడి నాయకులు దాడికి పాల్పడి దుర్భాషలాడాడు. ఈ ఘటనకు నిరసనగా ఎంపిడిఓ గంగయ్య, మండలంలోని గ్రామ సెక్రటరీ సిబ్బంది కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తపరిచారు. దాడికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ గంగయ్య డిమాండ్ చేశారు.

## హెల్మెట్ ధరించండి - ప్రాణాలు కాపాడుకోండి

**రామసముద్రం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



వాహనదారుడు హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చునని స్థానిక ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు రూరల్ సిఐ రమేష్ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలను నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాలు సంబశిస్తే అధికసంఖ్యలో మరణాలు సంబవిస్తున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అలా నడిపితే ప్రమాదాలకు గురై కుటుంబయజమానులు మరణిస్తే కుటుంబాలు రోడ్డున పడుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, గంగిరెడ్డి, లోకేష్, శాంతకుమారి, కిరన్‌యాదవ్, బాలాజి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

**ములకలచెరువు, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు అన్నారు. శుక్రవారం ఎస్ఐ వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలలో వాహనదారు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారన్నారు. మద్యం సేవించి వాహనాలు పడరాదని దీనిని అతిక్రమిస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకు మండలమీట్ నిర్వహించాలి

**ములకలచెరువు, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

హైకోర్టు ఆదేశాలతో ములకలచెరువులో మండల సమావేశం జనవరి 2న నిర్వహించాలని వైకాపా ప్రతినిధులు శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏఓ దివాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోహన్‌రెడ్డి, ఎంపిపి సాయిలీలా, సర్పంచ్‌లు రాంబాబు, రవిశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక పరిస్థితికి కొత్త రూపం మన్మోహన్ సింగ్

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 27 , ప్రభాత వార్త**

దేశ ఆర్థిక పరిస్థితికి కొత్త రూపం ఇచ్చి దేశ స్థితిగతులను మార్చిన గొప్ప ఆర్థిక వేత్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని, ఆయన మృతి చెందడం బాధాకరమని వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరాడంబరమైన మూలాల నుండి ఎదిగి గొప్ప ఆర్థిక వేత్తగా, ప్రభుత్వ పదవులలో పనిచేసే సంవత్సరాలుగా మన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేసుకున్న ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులి సునీల్ కుమార్, నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, కూడా మాజీ చైర్మన్ గురు మోహన్, నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సాధనకై ఓపెన్ ఫోరం

**బద్వేల్ అర్బన్, డిసెంబర్ 27, ప్రభాత వార్త**

ప్రజా సమస్యల సాధనకై ఓపెన్ ఫోరం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగము సంబంధించి ఓపెన్ ఫోరం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన ఇబ్బందులు గానీ, సందేహాలు గానీ నివృత్తి చేసుకోవచ్చునీ, అంతే గాకుండా పట్టణ అభివృద్ధి కొరకు తగు సూచనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణ పరిధిలో గల నాలుగు మెయిన్ రోడ్డులలో మార్జిన్ ల మీదికి వచ్చేలా స్టెప్స్, రేకులు షెడ్ లు,ఆక్రమణ ద్వారా డ్రైనేజీ కాలువల పైకి కట్టడాలు తొలగించడం కొరకు నాలుగు టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఇదివరకే ఆక్రమణలు స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని తెలియజేశామని, అలాంటి ఆక్రమణ కట్టడాలు కట్టిన వారు తక్షణమే స్వచ్ఛంధంగా మూడు రోజుల లోపల తొలగించుకో వాలన్నారు. లేనియెడల పురపాలక సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, టి.పి.బి.ఓ లు ప్లానింగ్ సెక్రటరీ లు,పట్టణ ప్రణాళిక సిబ్బంది మరియు యల్.టి.పి లు పాల్గొన్నారు



## జాబ్ మేళా

**పీలేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త ః**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడ్ ఆఫ్ మరియు డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సంయుక్త ఆధ్వర్యంలో పీలేరులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా విశేష విజయం సాధించింది. ఈ జాబ్ మేళాలో ఏయూ స్మాల్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంక్ మరియు ఫార్మా బ్రిడ్జ్ సొల్యూషన్స్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను అందించారు. ఈ జాబ్ మేళాలో 30 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కళాశాల విద్యార్థుల నైపుణ్యాలను గమనించిన సంస్థల ప్రతినిధులు 12 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎం. సుధాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దోనప్ప మరియు ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి కోఆర్డినేటర్ హరీష్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించిన



**రైల్వేకోడూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త.**

మండలంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకస్మాత్తుగా మరణించడంతో ఆయన చిత్రపటానికి రైల్వేకోడూరు మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పూల మాల వేసి రెండు నిమిషాల పాటు మోనం పాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన ఘనతఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,రైల్వే బోర్డు మెంబర్ భరత కుమార్ రెడ్డి,గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ,మండల నాగేంద్ర, రమేష్ బాబు,శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరిచారు



**పీలేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త ః**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరిచిందని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు శుక్రవారం కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను వ్యతిరేకిస్తూ వైకాపా పోరుబాట కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పీలేరు మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రా రెడ్డితో పాటు వైకాపా సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, జడ్పిటిసి ఏటీ రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, నియోజకవర్గస్థాయి అన్ని మండలాల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైకాపా మండల, గ్రామ స్థాయి నాయకులు, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక వియస్ఆర్ కళ్యాణ మండపం నుండి విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల పార్టీ కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, షాకీర్ విక్టరీ వెంకటరమణారెడ్డి, హరిత వెంకటరమణ, ఎన్ వి చలపతి, మహిత ఆనంద్, ఎం. మధుసూదన్ రెడ్డి, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాల

**లక్కిరెడ్డిపల్లె,డిసెంబరు 27 ప్రభాతవార్త**



గాలివీడు ఎంపిడిఓ జవహర్ బాబుపై దాడిచేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని లక్కిరెడ్డిపల్లె ఎంపిడిఓ రెడ్డెలయ 2సిచివాలయ సిబ్బంది తరుపున మండల ఇంజనీర్ సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిదులు ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేయడం మంచిదికాదన్నారు. ప్రజాప్రతినిధులు ఉద్యోగుల పట్ల దురుసుగా మాట్లాడడం, దాడులు చేయడం అమానుషమన్నారు.దీని ఎంపిడిఓల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఉద్యోగులుకు ప్రభుత్వం భద్రత కల్పించాలన్నారు. చిన్న చిన్న విషయాలకుకు ప్రభుత్వ ఉద్యోగలను బెదిరిండం, దాడులు చేయడం మంచిదికాదన్నారు ఈ కార్యక్రమంలో మంచాయతీ సెక్రేటరి సుదర్శన్రెడ్డి సిబ్బంది సాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి

**చిన్నమండెం డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

మండలంలోని దేవగుడిపల్లి గ్రామం జల్లావాండ్లపల్లి దగ్గర రాయచోటి మదనపల్లి ప్రదాన రహదారిలో ఈ నెల 22 వతేదీ రాత్రి ద్విచక్ర వాహనంలో రాయచోటి వైపు నుండి చిన్నమండెం వస్తున్న చిన్నమండెం బలజపల్లికి చెందిన పుల్లకొండ శ్రీనివాసులు (61) కి ప్రమాదం జరిగింది. అతన్ని చికిస్త నిమిత్తం తిరుపతి కి తరలించారు. సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్నీ శనివారం గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు వారి బంధువులు తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ముగ్గురికి రిమాండ్.

**చిట్వేలి,డిసెంబర్ 27, ప్రభాతవార్త:**




వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై రఘురాం తెలిపారు. ఎస్సై శుక్రవారం మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం పుల్లంపేట మండలం వత్తలూరు గ్రామానికి చెందిన ఏరుకాళ్ళ వెంకటేశ్వర్లు (32) తండ్రి సిద్దయ్య ఆగస్టు 26న పుల్లంపేట నందు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. దీనికి కారణం బాధితుని భార్య, ఆమెతండ్రి మరియు ఆమె సోదరుడి వేధింపులే కారణమని ముద్దాయి తల్లి రాములమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్వేలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామన్నారు. శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద తమను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుని భార్య ఏరుకాళ్ళ రేవతి, ఆమె తండ్రి కుర్రపోతుల వెంకటేష్ మరియు ఆమె సోదరుడు కుర్రపోతుల వంశీలను అదుపులోకి తీసుకొని, కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై రఘురాం తెలిపారు.

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**వేంపల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త :**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ , అంబేద్కర్ సేవా సమితి సభ్యులు డిమాండ్ చేశారు. వేంపల్లి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ , ఆమ్ ఆద్మీ పార్టీ , అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. అనంతరం నిరసన కార్యక్రమం చేసి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు చేశారు.

## ఎర్రచందనం పార్కును అన్ని విధాల అభివృద్ధి

**రైల్వేకోడూరు,అర్బన్ డిసెంబర్ 27, ప్రభాతవార్త.**



నియోజకవర్గంలో గత కొంత కాలంగా తరలిపోతున్న కలపను అరికట్టడంలో కోడూరు అటవీశాఖ అధికారులు విఫలమయ్యారన్న యోచనతో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టర్ సెల్వం ఆగ్రహించారు. శుక్రవారం కోడూరు ఎర్రచందనం పార్కును సిసిఎఫ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రచందనం పార్కును అన్ని విధాల అభివృద్ధి చేసి పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుందని తెలిపారు. దీనికిగాను ప్రభుత్వం నుంచి నిధులు కూడా మంజూరు చేసి పార్కు చుట్టూ ముళ్ళ కంచె, ప్రొటెక్షన్ వాల్ నిర్మించి పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దీనికికోడూరు ప్రాంత ప్రజలు నాయకుల సహకారం కూడా ఎంత అవసరమన్నారు.

## సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదు

**కె.వి పల్లి డిసెంబరు 27 ప్రభాతవార్త ః**

మండలంలోని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వగళ్ల గ్రామంలో ఉన్న హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారుల బృందం (డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీం) తనిఖీ చేసింది. జిల్లా గణాంకాల అధికారి ఓబుల్ రెడ్డి, నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమ అధికారి మునిరాజ, ఆరోగ్య విద్య భోధకులు బలరామ రాజులతో కూడిన బృందం కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లలోని డేటాను ఆర్.సి.హెచ్., యూవిన్, హెచ్.యం.ఐ.యస్ పోర్టల్స్ లో నమోదైన వివరాలతో సరిపోల్చి, సరైన డేటా ను నమోదు చేశారా..? లేదా..? అని తనిఖీ చేశారు. గ్రామంలో ఎంపిక చేయబడిన గర్భవతులకు, చిన్నపిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి పోర్టల్స్ లో నమోదైన హిమోగ్లోబిన్ లెవెల్స్‌ని పరిశీలించారు. వారికి రక్తహీనత రాకుండ తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, పబ్లిక్ హెల్త్ నర్సు రమాదేవి, సూపర్ వైజర్లు రుక్మిణి, పురుషోత్తం, సి.హెచ్.ఓ.లు లోకేశ్వరి, భావన, ఎ.యన్.యం. అలేఖ్య, ఆషా కార్యకర్తలు ధనలక్ష్మీ మరియు శంకరమ్మ పాల్గొన్నారు.

## భారతదేశం భవిష్యత్తు తరాల దిక్సూచిని కోల్పోయింది

**పీలేరు డిసెంబర్ 27 ప్రభాతవార్త ః**



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బ శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోమశేఖర్ రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ ఎల్ వెంకటేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు వెంకటరామయ్య మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ మాట్లాడుతూ భారతదేశం భవిష్యత్ తరాల దిక్సూచి నీ కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ రమణ, గ్యారంపల్లి సురేంద్ర, రాజశేఖర్, వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన రెవెన్యూ గ్రామసభలు

### - ఇన్‌ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలత

**సిద్దవటం, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు భూ సమస్యలపై మండల పరిధిలో జరిగిన రెవెన్యూ గ్రామసభలు ముగిశాయని ఇన్‌ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మాట్లాడుతూ డిసెంబరు 6వ తేదీ మొదలైన రెవెన్యూ గ్రామ సభలు రాజంపేట గ్రామ సభతో ముగిశాయని రైతు భూ సమస్యల పరిష్కారం కోసం మండల పరిధిలో వచ్చిన భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు ప్రతి సమస్య పరిష్కారం చేస్తామని ఆమె తెలిపారు. రెవెన్యూ సభలకు సహకరించినా ప్రజా ప్రతినిధులకు గ్రామ సర్పంచులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రభాకర్‌రెడ్డి, సర్వేయర్లు, వీఆర్ఏలు వెంకటేష్, వెంకటపతి పాల్గొన్నారు.

## ఎద్దుల వేమన్నగారిపల్లెలో సెమీ క్రిస్మస్ ఆరాధన

**తంబళ్లపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం ఆర్.ఎన్.తాండా పంచాయతీ ఎద్దుల వేమన్నగారిపల్లె సమీపంలోని చర్చిలో శుక్రవారం సెమీ క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలలో హిందూపురం పాస్టర్ సామేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఏసు ప్రవచనాలు ప్రబోధించారు. ఈ సందర్భంగా సెమీ క్రీస్తు ఆరాధన కార్యక్రమాల సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కొట్లపల్లి రెవెన్యూ సదస్సుకు 16 భూ సమస్యలు




**తంబళ్లపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి సచివాలయంలో జరిగిన కొట్లపల్లి రెవెన్యూ సదస్సుకు 16 భూ సమస్యలు వచ్చినట్లు తహసీల్దార్ హరిప్రసాద్ తెలిపారు. ఈ సదస్సులో రైతులు భూముల రెవెన్యూ రికార్డుల సవరణ, మానవుల ప్రాంతాలలోని తమ భూములకు రహదారి కల్పించాలని రతులు తమ జాయింట్ ఎల్‌పీఎంలను విడగొట్టి ఐబీ మంజూరు చేయాలని ఇంకా పలు భూ సమస్యలపై తహసీల్దార్ హరిప్రసాద్ వెంటనే స్పందించి ప్రతి సమస్యను కూలంకషంగా విచారణ చేసి త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీ రవీంద్ర, ఆర్ఐ ముద్దుకృష్ణ, సర్వేయర్ నరేంద్ర, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్టు అధికారి రామరాజు, వీఆర్వో బాషా, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## అనాధవ వృద్ధున్ని ఆశ్రమానికి

**బద్వేలు అర్బన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం రోడ్డుపై నడవలేని పరిస్థితిలో పడిపోయిన అనాథ వృద్ధిని గమనించిన విద్యుత్ శాఖ లైన్మెన్ రాగల శ్రీనివాసులు, ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ఏడిసి కె.వి రమణ ఇరువురు తన మానవత్వాన్ని చాటుకుని రోడ్డుపై పడిపోయిన వృద్ధున్నికి భోజనం ఏర్పాటు చేసి అనంతరం వారిని కాశి నాయన మండలం ఓబులాపురం గ్రామం వద్ద ఉన్న వివేక నంద సేవా ఆశ్రమానికి చేర్పించేందుకు అవసరమైన వాహన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు, రాత్రిపూట చలిలో వణికిపోతున్న వృద్ధునికి సురేష్ టెక్స్ టైల్స్ యజమాని సురేష్ దుప్పటిని ఏర్పాటు చేశారు, అనాథ వృద్ధుని వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఉండేలా ఆశ్రమానికి తరలించడంలో విద్యుత్ శాఖ లైన్మెన్ రాగల శ్రీనివాసులు ఆర్టీసి ఏడిసి కే,వీ రమణ రెండు గంటలపాటు అక్కడే నిలబడి ఆయనను ఆశ్రమానికి తరలించడం పట్ల స్థానికంగా ఉన్నటువంటి హరి కూల్డ్రింక్స్ తో పాటు పలు షాపులు యజమానులు వారిని అభినందించారు, తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో మేనేజర్ పిడతల రవికుమార్ లైఫ్ స్టైల్ దుకాణం యజమాని చాన్ భాషా సహకారంతో షాట్లు ఏర్పాటు ఏర్పాటు చేసి ప్రత్యేక ఆటోలో ఆశ్రమానికి తరలించారు

# సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ఒంటిమిట్ట డిసెంబర్27 ప్రభాతవార్త




రైతుల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు అని రాజంపేట టిడిపి ఇన్‌చార్జి సుగవాసి బాల సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం మండలంలోని ఒంటిమిట్టలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన భూఆక్రమాలను నివారించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక రెవెన్యూ సదస్సులు అన్నరు. పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించి 45 రోజులలో సమస్య పరిష్కరించే విదంగా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల స్పెషల్ ఆఫిసర్ బ్రహ్మయ్య, మండల తహసిల్దార్ రవణమ్మ, డిటిగౌరి, మండల టిడిపి అద్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, మండల సీనియర్‌నాయకుడు యస్‌వి రమణ, ఒంటిమిట్ట చెరువు సంఘం అద్యక్షుడు పాటూరి గంగిరెడ్డి, ఆంగదాల వెంకటసుబ్బయ్య,పత్తి సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, మౌలాలి, కట్టా యానాదయ్య, మండల ఆదికారులు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సలో వాగ్వాదానికి దిగిన నాయకులు

రెవెన్యూ సదస్సులో టిడిపి నాయకులు రెండువర్గాలు వాగ్వాదానికి దిగారు. కొద్ద సేపటికి మండల సీనియర్‌నాయకుడు కోమరా వెంకటసరసయ్య వర్గం సదస్సుకు విచ్చేసింది. సుగవాసి సదస్సునుంచి వెళ్ళిపోయారు. నరసయ్య వర్గం ఆదికారులను నీల దీశారు. మా పంచాయితీలో సదస్సు నిర్వహిస్తున్న తమకు తెలుప లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆదికారులు సర్ది చెప్పారు. స్టేజిపైన ఒంటిమిట్ట పంచాయితీ వారు కాకుండా ఇతరులు కూర్చోవడంలో గోడవ జరిగింది. ఇతర ప ంచాయతీ వారికి ఇక్కడి ఎందుకు కూర్చోబె ట్టినారు అని నరసయ్య వర్గం వారు నిలదీశారు. దీంతో సుగవాసి వర్గం, వె ంక టసరసయ్య వర్గం వారు వాగ్వాదానికి దిగారు. పరిస్థితి విషమిస్తుదండంతొ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇరు వర్గాలకు సర్ది చెప్పి గోడవ జరగకుండా చూశారు.తిరిగి సదస్సును ఆదికారులు నిర్వహించారు.

### భూ ఆక్రమాలపై ఆదికారులు విచారణ చేపట్టాలి

టిడిపి సీనీయర్ నాయకుడు కోమరా వెంకటసరసయ్య మాట్లాడుతూ మండలంలో గత ప్రభుత్వంలో జరిగిని భూ ఆక్రమాలపై ఆదికారులు విచారణ చేపట్టాలని తెలిపారు. శుక్రవారం ఆయన రెవెన్యూ సదస్సులో భూ ఆక్రమాలపై ఆదికారులు దృష్టికి తీసుకోచ్చారు. గత ప్రభుత్వంలో మండలంలో భూఆక్రమాలు జరిగాయిని ఇందుకు మండల స్దాయి ఆదికారి సహకరించారని తెలిపారు. ఆలాగే మండల తహసిల్దార్ కార్యలయం ఎదురుగా ఆక్రమంగా బిడ్జిని నిర్మించారు. ఆలాగే సుమారు ఎకరా ప్రభుత్వం భూమికి ఆక్రమించారు. ఆదికారులు వెంటనే చర్యలు తీసుకోని ఆ బిడ్జిని కూల్చాలని కోరారు. ఆలాగే మండలంలో వందలాది ఎకారాలు భూములను గత ప్రభుత్వంలో ఆదికారులు ఆ నాయకులకు కట్టబెట్టారన్నారు. వాటిపై చర్యలె తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం టిడిపి నాయకులు పామూరు సుబ్రమణ్యం, మామిళ్ళ ఈశ్వరయ్య, బాలమునెయ్య,మెదుగుల నరసింహాలు, మామిళ్ళ రామకృష్ణయ్య తదితరులు పాల్గోన్నరు.

# రెవెన్యూ సదస్సులతో ప్రజల వద్దకు పరిపాలన

## విద్యుత్ చార్జీలు పెంచింది జగన్ కాదా? టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త



రెవిన్యూ సదస్సులతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల వద్దకు పరిపాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని అన్నారు. శుక్రవారం రాజంపేట మండలం, వరదయ్య గారి పల్లె గ్రామపంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సదస్సుకు హాజరై అయన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తాసిల్దార్ పీర్ మున్ని అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రజలు తెలియజేసిన పలు సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య మీది, పరిష్కారం బాధ్యత ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన ప్రతి సమస్యను అర్జీ రూపంలో ప్రజలు అధికారులకు సమర్పించాలని కోరారు. ప్రశాంతత వాతావరణంలో రైతులు భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాసిల్దార్ పీర్ మున్నీ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎల్లం రాజు, వరదయ్యగారి పల్లె మాజీ సర్పంచ్ కామినేని సతీష్ చౌదరి, ఎంపీటీసీ పాలేటి నాగార్జున నాయుడు, మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, గ్రామ నాయకులు నారాయణ నాయుడు, సోమయ్య నాయుడు, నరసింహులు నాయుడు, యోగి వెంకటయ్య నాయుడు, హత్యారాల మాజీ చైర్మన్ శంకర్రాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు, తులసి నాగేంద్ర, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై వైకాపా దొంగ నాటకాలు: చమర్తి

ఇది చార్జీలపై వైకాపా ఆడుతున్న దొంగ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జగన్ మోహన్ రాజు ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీలు పెరిగాయని వైకాపా చేస్తున్న ఆందోళన పై మండిపడ్డారు.రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేసిన వైకాపా నాయకులు ప్రస్తుతం ప్రజా పరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వంపై చేస్తున్న దొంగ నాటకాలను ఎవ్వరు నమ్మరని గుర్తు చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉండగా పదిసార్లు విద్యుత్ ఛార్జింగ్ పెంచిన ఘనత వైకాపా దేనన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను ఎలా తగ్గించాలో చూస్తున్న ప్రజా ప్రభుత్వం తమదన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేసి,ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ వైకాపా నాయకులు చేస్తున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, ఒక్కసారి కూడా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకపోగా,ప్రజల సమస్యలు పట్టించుకోని వైకాపా నాయకులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## 17 మందికి ఉద్యోగ నియామకాలు

కలికిరి, డిసెంబరు 27, ప్రభాతవార్త:



కలికిరి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు టీసీఎస్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. గత నెలలో వీరికి నిర్వహించిన ఆన్‌లైన్ ప్రాంగణ నియామకాల్లో వీరు ఎంపికైనట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగం చెందిన 9 మంది విద్యార్థులు, ఈఈఈ విభాగం విద్యార్థులు నలుగురు, ఈసీఈకి చెందిన నలుగురు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ త్యాగరాజన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రమణారెడ్డి, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

కలికిరి, డిసెంబరు 27, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఇంటి నిర్మాణ పనులు ఈనెల 31వ తేదీ లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో భానుమూర్తిరావు ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ నిర్మాణాలపై ఎంపీడీవో ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలంలో 36 ఇళ్లు ఆర్‌సీ స్థాయిలో ఉన్నాయని 560 ఇల్లు వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు గ్రామాల్లో పర్యటించి ఇంటి నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఈనెల 31 లోపు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో సుజాత, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని ర్యాలీ

జమ్మలమడుగు, డిసెంబరు 27, ప్రభాతవార్త:

పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని వైసీపీ ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని సంస్కరణల యోధుడు మన్‌మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పించారు. అనంతరం సాయిరాం థియేటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని భారీ ర్యాలీ నిర్వహించారు. పలు కూడళ్లల భారీ నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు ఛార్జీలు తగ్గిస్తామని చేనేతలకు, ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్తు ఛార్జీలు మోత నుంచి భారం తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా రూ.6కోట్ల మేరకు అదనపు ఛార్జీల భారం మోపిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, చిన్నకొమెర్ల జగదీశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వైసీపీ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంబాయి, రిషికేశవరెడ్డి, ముల్లా జానీ, నాగేశ్వర్‌రెడ్డి, యోబు, మలికిరెడ్డి, హనుమంత్‌రెడ్డి, పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, దన్నవాడ మహేశ్వర్‌రెడ్డి, జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి

రాజంపేట అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపాలిటీ పారిశుధ్య విభాగంలో పని చేస్తూ ప్రమాదవశాత్తు, అనారోగ్య కారణాల రీత్యా చనిపోయిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ.రామ్నాజులు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బివి రమణ, పివి రమణ జిల్లా ఉపాధ్యక్షులు వై శంకరయ్య పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా కమిటీ (సిఐటీయు అనుబంధం) ఆధ్వర్యంలో రాజంపేట మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో గత నాలుగు సంవత్సరాల క్రితం కప్పాల శ్రీనివాసులు విధి నిర్వహణలొ గుండెపోటుతో చనిపోగా ఆ కుటుంబంలో ఆయన భార్య కప్పాల మాతమ్మకి ఉద్యోగం ఇవ్వాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కమిషనర్ నుండి కలెక్టరేట్ వరకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ న్యాయం జరగ లేదన్నారు. ఇదే క్రమంలో కౌన్సిల్ కు హాజరైన రాజ్యసభ ఎంపీ మేడ రఘునాథ్ రెడ్డికి, మున్సిపల్ చైర్ పర్సన్ పోలా శ్రీనివాసరెడ్డికి, స్థానిక శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి ,మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరావుకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. వారందరూ వర్కర్ల సమస్యలు పెండింగ్ లేకుండా చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్లు ,జిల్లా నాయకులు లక్ష్మీదేవి మాతమ్మ, శివ శంకర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ముడుంపాడు గ్రామంలో 37 అర్జీలు

సుండుపల్లె, డిసెంబర్ 27, ప్రభాతవార్త:




మండలంలోని భూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి జయరాముడు అన్నారు. శుక్రవారం మండలంలోని ముడింపాడు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులపై రైతులందరికీ భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. అనంతరం తహసిల్దార్ దైవాదీనం మాట్లాడుతు ప్రజలకు మండలంలోని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఉన్నటువంటి భూసమస్యలను అర్జీ మూలకంగా తెలియచేయాలన్నారు, అర్జీలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొంటాము అని ఆయన తెలియజేసారు. గ్రామసభకు 37అర్జీలు వచ్చాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయరాముడు, తహసీల్దార్ దైవ దినం. మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య. ఆర్ఐ శ్రీనువాసులునాయక్, ఎండోమెంట్ అధికారి నారాయణస్వామి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు కళ్ళే. రెడ్డెప్ప విఆర్ఓ హరీష్, రెవెన్యూ సిబ్బంది. సచివాలయం సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

వాల్మీకిపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త ః



ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని వాల్మీకిపురం తహసీల్దార్ పామిలేటి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చింతలవారిపల్లె గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో భూములకు సంబందించిన సమస్యలను తమ దృష్టికి తెచ్చినట్లయితే త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం రైతుల నుండి వినతులు స్వీకరించి పలు సమస్యలను చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి ప్రసన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుగుణ, సర్వేయర్ పూర్ణ చంద్ర, వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులకై గోకృపామృతము తయారీపై శిక్షణ



మైదుకూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ యం. బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆదిరెడ్డి పల్లె గ్రామంలో పకృతి వ్యవసాయ పద్ధతులపై గోకృపామృతము తయారీ మరియు వినియోగం,ఉపయోగాలపై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. గోకృపామృతము తయారీకి గాను 2 లీటర్ల గోకృపామృతముకి కల్చరు, ఒక లీటరు పుల్లటి మజ్జిగ,2 కేజీల నల్లటి బెల్లము, 200 లీటర్ల నీటిలో బాగా కలిపి 5 రోజులు పులియ పెట్టాలి తరువాత ఈ ద్రావణాన్ని డ్రిప్ ద్వారా అనుసంధానం చేసి మనకు కావాల్సిన పంటలకు ఉపయోగించుకోవచ్చు. ఈ గోకృపామృతము ద్రవ జీవామృతమునకు మారుగా దాని స్థానంలో పోషకాలను అందించే ఒక సహజ ద్రావణంగా వాడుకోవచ్చు.తక్కువ ఖర్చుతో సుమారు ఒక ఎకరా పొలంకు వాడుకోవచ్చు ఈ శిక్షణ కార్యక్రమంలో ఆదిరెడ్డిపల్లె రైతులు మరియు ఏపీ సీఎన్ ఎఫ్ ఉద్యోగులు వెంకటయ్య, ఆదినారాయణ, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెడ్‌కానిస్టేబుల్ రాజయ్యకి నివాళి

రైల్వే కోడూరు అర్బన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ వాస్తవ్యులైన హెడ్ కానిస్టేబుల్ సింగమాల రాజయ్య (రాజేష్) అకస్మాత్తుగా మరణించగా రాజయ్య పార్థవదేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వైసిపి నేతలు ర్యాలీ



మైదుకూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైయస్సార్ సిపి పోరుబాటలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి నేతృత్వంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నంద్యాల రోడ్డు డి ఈ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మస్వరూపం

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :



అన్నం పరబ్రహ్మ స్వరూపమని అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, ఓం సాయి ఫ్యాన్సీ స్టోర్ జొన్నలగడ్డ సుధాకర్ అన్నారు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ తండ్రి కీర్తిశేషులు పత్తి శ్రీనివాసులు 29,వ వర్ధంతి సందర్భంగా తెలుగు గంగా కాలనీలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే అనాథ వృద్ధులకు శుక్రవారం రుచికరమైన భోజనం, తినుబండారాలు, పండ్లు వితరణ కార్యక్రమాన్ని అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) చేతులమీదుగా పలువురికి వితరణ చేయడం జరిగింది, అనంతరం ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ అనాథ వృద్ధులను ప్రేమ ఆప్యాయతగా పలకరించి ఆశ్రమానికి వారి వంతు సహాయ సహకారాలు అందిస్తూ వారి మానవత్వాన్ని చాటుకోవడం వారి సేవలను తామెప్పుడు మరిచిపోలేమన్నారు, ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు పిడతల రవికుమార్ వి,వి,రమణ పాల్గొన్నారు.

## రోడ్డు వేయకుండానే నిధులు దుర్వినియోగం

సుండుపల్లె,డిసెంబర్ 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామానికి సంబదించి పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ఫీల్డ్‌లో ఎంక్వాయిరీ చేయాలని జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్‌కు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిచెర్ల శివశంకరయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు డిఈ కానూరు శ్రీనివాసులు చిన్నగొల్లపల్లె గ్రామం అప్పయ్యగారిపల్లె నందు రోడ్డు వేయకుండానే దుర్వినియోగమైన 1.74 లక్షల రూపాయలు సీసీ రోడ్డు పనిని పరిశీలించి గ్రామస్తులను కూడా వివరణ కోరగా రోడ్డు వేయకుండానే ఇలా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తూ నిధులు దుర్వినియోగం చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డిఈ శ్రీనివాసులు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి దుర్వినియోగమైన సొమ్మును రికవరీ చేస్తామని ప్రజలకు న్యాయం చేస్తామని తెలియజేశారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక సదస్సు ధ్యేయం

కలికిరి, డిసెంబరు 27, ప్రభాతవార్త:

మండలంలోని మారుమూల గ్రామాల్లో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించినట్లు కలికిరి మండలం తహసీల్దార్ మహేశ్వరీబాయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని టి.సండ్రవారిపల్లెలో తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో రెవెన్యూలో 16 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వాటిని ఆన్‌లైన్ చేసి త్వరలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. శుక్రవారం తెల్లవారు నుంచే వర్షం పడుతున్నా గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడంపై అటు మారుమూల గ్రామాల ప్రజలు, రైతులు ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం నోడల్ అధికారి జయప్రకాష్, కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప, స్థానిక సర్పంచ్ జావీదా, వీఆర్‌వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## జీవనశైలిపై ప్రభావం చూపుతున్న ఎఫ్‌త్రీపై అవగాహనే లక్ష్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త:



మానవుని జీవనశైలి పై ప్రభావం చూపుతున్న ఫిట్నెస్ ఫన్, ఫుడ్ పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఎఫ్‌త్రి ప్రోగ్రాం చేపడుతున్నట్లు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఫ్ 3 కార్యక్రమం గోడపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటలకు వరకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఫిట్, ఫన్, ఫుడ్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు తెలిపారు. మానవ జీవణ శైలిలో ఫిట్నెస్, ఆహారం, ఎటువంటి ప్రభావం చూపుతాయో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రజలకు వివరిస్తారన్నారు. పలు పోటీలను విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించి బహుమతులను అందిస్తామన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఎఫ్ 3 పేరుతో ఈ కార్యక్రమాన్ని చైర్మన్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీంద్ర అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి, డైరెక్టర్ లోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎంతోమందికి ఉపాధి కల్పించడం అభినందనీయం

ప్రొద్దుటూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త



జక్కా పెద్దన్న ఆధ్వర్యంలో జ్యోతి ఫుడ్స్‌ను స్థాపించి అందులో ఎంతో మంది ప్రజలకు ఉపాధి కల్పించడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం గోపురం పంచాయతీ పరిధిలోని కొర్రపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన జ్యోతి ఫుడ్స్ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఎంతో మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో జక్కా పెద్దన్న ఫార్మింగ్ సంస్థ ఏర్పాటు చేసి అందులో రకరకాలైన తిండి దినుసులు మరియు నాన్ వెజ్ పచ్చళ్ళు తయారు చేయడం కాకుండా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ దిన జనాభివృద్ధి చెంది సుమారు 1000 మందికి ఉపాధి కల్పించేలా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. జ్యోతి ఫుడ్స్ అధినేత జక్కా పెద్దన్న మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణలో జ్యోతి ఫుడ్స్ ద్వారా అన్ని రకాల నాణ్యమైన నాన్ వెజ్ పచ్చళ్ళు దిండు దినుసులు తయారుచేస్తూ మార్కెటింగ్ చేస్తున్నామన్నారు అంతే కాకుండా ఫార్మింగ్ చేసుకోవడానికి ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని వారి ద్వారా మరింత మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సంస్థ ద్వారా మన రాయలసీమ ప్రాంతంలో లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యమన్నారు. అనంతరం జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ జాబ్ మేళా లో నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీడీఓపై మాజీ ఎంపీపీ దాడి

### - ఎంపీడీఓను ఫోన్లో పరామర్శించిన మంత్రి, కలెక్టర్




గాలివీడు, డిసెంబర్ 27(ప్రభాతవార్త):

స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి చాంబర్‌లో విధి నిర్వహణలో ఉన్న ఎంపీడీఓ జవహర్‌బాబుపై మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచినట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంపీడీఓ కథనం మేరకు.. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఎంపీపీ ఛాంబర్ గది తాళాలు ఇవ్వమని సుదర్శన్ అనుచరులు అటెండర్‌ను అడగ్గా ఎంపీపీ వస్తే తాళాలు ఇస్తామని, ఇతరులకు ఇస్తే భారీ సంఖ్యలో ఎంపీపీ ఛాంబర్‌లో కూర్చుంటున్నారని సమాదానమిచ్చారు. అంతలోనే మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, పలువురు వైకాపా నాయకులు తన ఛాంబర్‌లోకి వచ్చి తలుపులు బిగించి దళితుడైన నీకు ఇంత అహంకారమా అంటూ దూర్భాషలాడుతూ కుర్చీలోంచి కిందకు తోసి ఇష్టానుసారంగా పిడిగుద్దులు కురిపించారు. కార్యాలయ సిబ్బంది, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు తలుపులు బద్దలు కొట్టి దాడి చేస్తున్న వారిని అడ్డుకోవడంతో తాను ప్రాణాలతో బయటపడ్డానన్నారు. తన డ్రైవర్, కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లను సైతం మాజీ ఎంపీపీ, వైకాపా నాయకులు దాడి చేసి గాయపరిచారన్నారు. అనంతరం లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి, ఎస్ఐ రామకృష్ణలు మాజీ ఎంపీపీ, వైకాపా నాయకులను బలవంతంగా కార్యాలయం నుంచి బయటకు పంపి పోలీసు వాహనాల్లో తీసుకెళ్లడంతో సమస్య సర్దుమణిగింది. ఘటన తెలిసిన వెంటనే వైకాపా, టీడీపీ శ్రేణులు ఎంపీపీ కార్యాలయంలోకి రావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రభుత్వ వైద్యులు ఎంపీడీఓను పరీక్షించి ఎంపీడీఓ ఆరోగ్యం నిలకడగా లేదని మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్‌లు ఎంపీడీఓను చరవాణిలో పరామర్శించారు. శాంతిభద్రతలను అదుపులోకి తేవడానికి పోలీస్ ప్రత్యేక దళాలను రంగంలోకి దింపి సమూహాలను చెదరగొట్టారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఒకటవ పట్టణ పోలీసులు కథనం మేరకు వివరాలిలా వున్నాయి. తంబళ్లపల్లి మండలం దండువారిపల్లికి చెందిన లేట్ పాపన్న కుమారుడు బి.వెంకట్రమణ (60), అతని సేహ్నితుడు మురాషా (55)లు ద్విచక్రవాహనంలో గురవారం మదనపల్లెకు విచ్చేశారు. అక్కడ కార్పెంటర్ పనులకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్లుతుండగా సంగం ఫంక్షన్‌హాల్ సమీపంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వీరిని మదనపల్లె ఆసుపత్రికి తరలించగా, వెంకట్రమణ పరిస్థితి విషమంగా వుందని తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతిలో చికిత్సలు పొందుతున్న వెంకట్రమణ శుక్రవారం తెల్లవారిఝామున మృతి చెందాడు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంకు శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## కేసులు నమోదు చేయకండి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

ట్రాఫిక్‌లో జరిగిన చిన్నపాటి ఘర్షణకు సంబంధించి ఎవరిపై కేసులు నమోదు చేయవద్దని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు మదనపల్లె డిఎస్పీ కొండయ్యనాయుడుకి విన్నవించారు. బుధవారం రాత్రి మదనపల్లె ఆర్టీసి బస్టాండ్ వద్ద జరిగిన ఘర్షణ, అపై జరిగిన ధర్నాలపై జిల్లా ఎస్‌పి సీరియస్‌గా తీసుకుని ధర్నాలో పాల్గొన్న 50 మందిపై కేసులు నమోదు చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై శ్రీరామ్ చినబాబు డిఎస్పీని కలిసి సద్దుమణగిపోయిన వివాదంకు సంబంధించి ఎటువంటి కేసులు పెట్టవద్దని కోరారు. అలా కేసులు నమోదు చేస్తే ఓ వర్గం అసంతృప్తికి లోనైయే ప్రమాదం వుందన్నారు. శ్రీరామ్‌చినబాబు వెంట కూటమి నాయకులు దొరస్వామినాయుడు, బండి ఆనంద్, భగవాన్, జర్మన్‌రాజు, శ్రీకాంత్ తదితరులు వున్నారు.



# మున్సిపాలిటీ మీ ఆస్తి అనుకున్నారా...? మీ ఇష్టం వచ్చిన నిర్ణయాలు తీసుకుంటే ఎలా?

### మున్సిపల్ కమిషనర్ పై ఎమ్మెల్యే, కౌన్సిలర్ల ఆగ్రహం... వాడి,వేడిగా పాలకవర్గ సమావేశం






రాజంపేట అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త
ప్రజలకు జవాబు దారితనం పాలకవర్గమని, వారికి తెలియకుండా నిర్ణయాలు ఎలా తీసుకుంటారని, మీ సొంతఆస్తి అనుకుంటున్నారా అంటూ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రాజంపేట కమిషనర్ నాగేశ్వరరావు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకొర్గానికి తెలియకుండా మరోసారి నిర్ణయాలు తీసుకుంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో ఏం జరిగినా మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ పాలకవర్గ సమావేశం చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు దొంక సూరి, కూండ్ల వెంకటరమణారెడ్డి, పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ధ్వజమెత్తారు. కార్యాలయంలో విధి నిర్వహణ కోసం పారిశుధ్యం, వాటర్ వర్క్స్, అన్నమయ్య ప్రాజెక్టు వర్క్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను ఎంతమందిని పెట్టుకుంటారని మండిపడ్డారు. అసలే పారిశుధ్యం బాగాలేకపోతే ఆవిభాగం సిబ్బందిని కూడా ఎందుకు కార్యాలయంలో ఉన్నారని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో బాధ్యత లేకుండా ఎవరు పడితే వారు ఇష్టం వచ్చినట్లు కంప్యూటర్ విభాగంలో కూర్చుంటున్నారని, మదనపల్లి లాగా సంఘటన జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహించే వహించనట్లయితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని విరుచుక పడ్డారు. అసలు కౌన్సిల్ అనుమతి లేకుండా కొత్తవారిని ఎలా కార్యాలయంలో పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఈ విషయమైమున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవి తమకు తెలియదని చేతులెత్తారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అమర్నాద్‌రెడ్డి కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఆస్తి అనుకుంటున్నారా ఇష్టం వచ్చినట్లు చేయడానికి అని ధ్వజం ఎత్తారు. మున్సిపల్ అద్దె భవనాల్లో అద్దె కుంటున్న వారు 21 లక్షలు బకాయి ఉన్నారని అజెండాలో ఆర్ఐ హరి ప్రస్తావించగా మున్సిపల్ కౌన్సిలర్ వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. సామాన్యులు ఇంటి, నీటి పన్నులు చెల్లించకపోతేనే పది సార్లు తిరుగుతారని వారిని ఎలా వదిలేశారని ప్రశ్నించారు. మనూరు కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ మూడేళ్లుగా మన్నూరు నుంచి ఎర్రబల్లె,ఉస్మాన్ నగర్ వరకు భారీ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరుతున్న దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్ కాలపరిమితి పూర్తయ్యలోగానైనా ఈ సమస్య పరిష్కరిస్తారా అని ప్రశ్నించారు. అందుకు స్పందించిన డిఈ ఈశ్వర్ రెడ్డి, ఏఈ మల్లేష్ మాట్లాడుతూ ఈ టైమే చేపట్టేందుకు లెవెల్స్ సమస్య ఉందని స్పష్టం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వస్తే తప్ప పరిష్కారం కాదని చెప్పారు. కనీసం ఆపనైనా చేయాలని కౌన్సిలర్ కోరారు. 15వ ఆర్థిక సంఘం 62.50 లక్షలు, రెండో విడత 60.06 లక్షలతో పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదించింది. మున్సిపాలిటీలో వివిధ వార్డులలో 6.52 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనగా ర్యాలీ చేసిన వైసీపీ నాయకులు



బద్వేల్ అర్బన్ డిసెంబర్ 27: ప్రభాతవార్త :
బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు శుక్రవారం భారీ ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ప్రజలపై భారం పడకుండా చేయాలని కరెంట్ ఏడి కులాయప్ప కువినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంకు కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్సీ డీ.సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధ నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథరెడ్డి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గడిచిన ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. పెంచిన కరెంట్ చార్జీలు ప్రజలపై పెనుభారంగా మారుతున్నాయని తెలిపారు. పెంచిన చార్జీలను ఉపసంహారించుకోవాలనీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని కడప జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్నందుకు గతంలో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పరిస్థితి మారిపోయింది. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర రామ్ రెడ్డి, పుత్త శ్రీరాములు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ, వంకెల పెద్ద పోలిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి, జడ్పిటిసి పోల్ రెడ్డి, సింగసాని శివయ్య, రాజేష్ రొండా మాధవరెడ్డి, బంగారు సీనయ్య, పుత్త శ్రీరాములు, గానుగపెంట రమేష్ బాబు సరిటాల మోలాలి, కనిశెట్టి రమేష్, పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, బుజ్జం రమణ, తోట నాగేశ్వరరావు, పాటు నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కురబలకోటలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



కురబలకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :
మండల కేంద్రమైన కురబలకోటలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు సైతం కురుస్తున్నా గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది మురుగునీటి కాలువల్లో చెత్తా చెదారాన్ని తొలగించింది. వర్షపునీరు, మురుగునీరు, కాలువల్లో ప్రవహించడం చెత్తాచెదారం అడ్డు తగలకుండా తొలగిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల వద్ద మురుగునీటి కాలువల్లో ట్రాక్టర్ ఇరుక్కుపోవడంతో మట్టి కాలువనిండి నిండిపోయింది. దీంతో వర్షపునీరు నిలిచిపోయి కాలువ నిలిచిపోవడంగో మురుగునీటితో ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్ స్పందించి తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. గత వారం రోజులుగా పిచ్చిమొక్కలు కాలువల వెంబడి చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రత తెదేపాదే



పులివెందుల, డిసెంబరు 27, ప్రభాతవార్త :
పెద ప్రజల ఆరోగ్య భద్రత తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానిదే అని శాసన మండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం పులివెందుల నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. 10 మంది బాధితులకు సుమారు 24,15,531/ లక్షల విలువచేసే చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు రామ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానిదే అన్నారు. పేద ప్రజలు డబ్బులు లేక వైద్యానికి దూరం అవ్వకూడదని, అన్ని రకాల రోగాలను ఆరోగ్య శ్రీ లో ప్రభుత్వం పొందుపరిచిందని, దాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, శాసనమండలి సభ్యులు రామ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రత్యేక అలంకరణలో కోర్టులో గంగమ్మ



మదనపల్లె,, డిసెంబర్ 27 ప్రభాతవార్త :
మదనపల్లె పట్టణం బెంగుళూరు రోడ్డులోని కోర్టులో గంగమ్మ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి అమ్మవారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి నైవేద్యరూపంలో పెట్టిన ప్రసాదాలను భక్తులకు పంచారు. శుక్రవారం కావడంతో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారిని దర్శించుకొంటున్నారు.

# దేశ ఆర్థిక సంస్కరణల రూప కర్త మన్మోహన్ సింగ్

పీలేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త :
భారతదేశ ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ అభివృద్ధికి నూతన ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారని, ఆయన మరణం దేశానికి తీరని లోటని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు.మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో శుక్రవారం పీలేరు లోని గాంధీ కూడలి నందు పూలమాలలు వేసి అంజలి ఘటించారు తదుపరి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రశంసలు అందుకున్న గొప్ప నేత, మేధావి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పనిచేసిన ఆయన ఎన్నో అద్భుతమైన సంస్కరణలను అమలు చేశారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలను రూపొందించారన్నారు. తాను ప్రధానమంత్రిగా కొనసాగినంత కాలం భారతదేశ గౌరవాన్ని కాపాడటంలో వెనక్కు తగ్గలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, యూసఫ్ ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు సాధిక్, పవన్, రెడ్డిశేఖర్, సాంబశివ, ఇమ్రాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.




# మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



రామసముద్రం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :
మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన మారెమ్మ ఆలయంఒ శుక్రవారం అమ్మవారి ఆలయం శుద్దిచేసి మారెమ్మకు పలురకా పుష్పాఉ, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. పూజారి కృపాకర, భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

### మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి

మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :
కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా శుక్రవారం మదనపల్లెలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం నందు వైకాపా నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే రెండు పర్యాయాలు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికల ప్రచారంలో ఊరూరా చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచడం భావ్యం కాదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. అనంతరం డివిజన్ కార్యాలయంలో డిఈ గంగాధర్‌కు పెంచిన విద్యుత్‌చార్జీల పట్ల వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర ఖనిజసంపద మాజీ చైర్మెన్ షమీం అస్లాం, జడ్పిటిసిలు ఉదయ్‌కుమార్, సిహెచ్‌రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# 29న ఉచిత మెడికల్ మెగా క్యాంపు

మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :
పట్టణంలోని నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లేవుట్‌లో ఉన్న మున్సిపల్ వివేకానంద హైస్కూల్ నందు ఈనెల 29న ఆదివారం బిగ్‌టీవి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో పట్టణంలోని కెమిస్ట్ అండ్ డ్రగిస్టు అసోసియేషన్, అమ్మా సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి సహాయసహకారాలతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈక్యాంపు నందు ఉచితంగా ఈసిజి, జిఆర్‌బిఎస్, బీపి, ఫ్రీ మెడిసిన్, ఫ్రీ కన్సలంటేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈక్యాంపు ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### కరెంటు చార్జీలు పెంచమని

# ప్రజలపై 15 వేల కోట్ల భారమా?

### ఎంపీ మేడా రఘునాథరెడ్డి ధ్వజం




రాజంపేట అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త
ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచమని పలుమార్లు వాగ్దానాలు చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకంగా 15 వేల కోట్ల రూపాయల భారం మోపడం దారుణమని వైసిపి ఎంపీ మేడా రఘునాథరెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం వైసీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాజంపేటలో పెంచా విద్యుత్ వ్యాఖ్యలకు నిరసనగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి విద్యుత్ డిఈ కార్యాలయం వరకు ఎంపీ రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పూల శ్రీనివాసరెడ్డితో కలిసి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ట్రాన్స్కో ఈ రాష్ట్ర రెడ్డికి ఇది చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో డిస్కమ్ లకు ఉచిత విద్యుత్తో ప్రజలపై భారం పడకుండా 43 వేల కోట్ల రూపాయలు చెల్లించారని గుర్తు చేశారు .డిస్కములపై భారం మోపే ఉద్దేశం జగన్కు లేదన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మాట్లాడుతూ కూటమినేత చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను మోసం చేశారని వీరుచుక పడ్డారు. కరెంట్ చార్జీలు తగ్గించేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు .కేసులకు భయపడే లేదని స్పష్టం చేశారు. ఉద్యమాలు తమకు కొత్త కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, ఇర్గం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మిరియాల సురేఖ, కుందా నెల్లూరు గోపిరెడ్డి , సని శెట్టి నవీన్, కూండ్ల వెంకటరమణారెడ్డి,పాపినేని విశ్వనాథరెడ్డి, భాస్కర్ రాజు, అరిగెల సౌమిత్రి, ఎస్ మునాఫ్ ,తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తుకు

# తల్లితండ్రుల సహకారం అవసరం



వేంపల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త :
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లితండ్రుల సహకారం అవసరం అని ప్రిన్సిపాల్ రామ సుబ్బయ్య అన్నారు. వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ ఎం.రామసుబ్బయ్య అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. హాజరైన తల్లితండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థుల హాజరు పట్టికలను, ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు అందించారు. విద్యార్థిని, విద్యార్థులు అర్ధ వార్షిక పరీక్షలలో సాధించిన ప్రగతిని గురించి మరియు అభ్యసన ప్రక్రియలో వెనుకబడిన విద్యార్థిని, విద్యార్థుల గురించి ప్రధానంగా చర్చించారు. ఇంటర్మీడియట్ బోర్డు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్ప పథకం గురించి ఆయన వివరించారు. మార్చి నెలలో ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలలో అత్యున్నత ఫలితాలను సాధించడానికి రూపొందించిన షెడ్యూల్ వివరించారు. రాబోయే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి తల్లిదండ్రులు మరియు కళాశాల సిబ్బంది చేపట్టవలసిన చర్యల గురించి వివరించారు. జనవరి మొదటి వారం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గురించి కూడా చర్చించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రామ సుబ్బయ్య, అధ్యాపకులు రవి, బాలయ్య, సుబ్బరాయుడు, భాస్కర, అంజాద్ అలీ, జగన్, కిరణ్మయి, పుల్లయ్య, బాబి, బోధనేతర సిబ్బంది, ,నాగమ్మ, విజయ్, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

### శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలకు

# ప్రతిష్టాత్మక నాక్ బి ప్లస్ గుర్తింపు



రాయచోటి డిసెంబర్ 27 ప్రభాతవార్త
2001 వ సంవత్సరమున స్థాపించబడి, ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదిరాయి వేసి ఉన్నత స్థాయిని అధిరోహించడంలో తనదైన ముద్ర వేస్తూ, వెనుకబడిన అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విద్యను అందించడంలో తలమానికంగా నిలిచిన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల తలపాగా లో చేరిన మరో కలికితురాయి. ప్రతిష్టాత్మక నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్( నాక్) సంస్థ నుండి బి ప్లస్ గ్రేడ్ సాధించి మరోసారి తన సత్తాను చాటి వార్తల్లోకి ఎక్కింది. ఈ సందర్భంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో అమలుపరుస్తున్న అకాడమిక్ బోధన,పరిశోధన, ప్రయోగశాలలు, విద్యార్థుల అకాడమిక్ ఫలితాలు, ప్లేస్మెంట్స్ వంటి అంశాలను ప్రామాణికంగా చేసుకొని నాక్ సంస్థ ప్రతినిధులు కళాశాలకు ఈ గుర్తింపును అందించారని తెలియజేశారు. ఈ సందర్భంగా 21 సంవత్సరముల సుదీర్ఘ సాంకేతిక విద్యా బాటలో యూనివర్సిటీ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్స్, ప్రతి సంవత్సరం అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించడం, ఉత్తమ ఫలితాలతో విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికై యూనివర్సిటీ పరిధిలో కళాశాల అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నదని వివరించారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ సంస్థల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల యందు ,బ్యాంకింగ్, సాఫ్ట్వేర్ రంగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. యాజమాన్యం మరియు కళాశాల సిబ్బంది సమిష్టి కృషితో కళాశాలకు ఈ గుర్తింపు లభించిందని అభిప్రాయం పడుతూ ఇంజనీరింగ్ విద్యలో సమూల మార్పుల కోసం అటానమస్ హోదా ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలియజేశారు. ఈ గుర్తింపును సాధించడంలో సహకారం అందించిన కళాశాల యాజమాన్యం మరియు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలో కేక్ ను కట్ చేసి బాణాసంచా కాల్చి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి .బాలాజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగమోహన్ చందు వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు




# జగజ్జననికి మార్గశిర మాస ప్రత్యేక పూజలు



రాజంపేట అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త
మహాలక్ష్మికి అత్యంత, పవిత్రమైన మార్గశిర మాసంలో అందులోనూ శుక్రవారం కావడంతో స్థానిక అమ్మవారిశాలలో పురోహితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జామునే అమ్మవారికి సుప్రభాత సేవతో మేల్కొలిపి భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం పంచామృత అభిషేకం చేశారు.అష్టోత్తర శతనామావళి చేశారు. వేద పఠనంతో అమ్మవారికి, భక్తులకు ఆశీర్వచనం చేశారు. వాసవి మాతను పసిడి చీరతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పెంచలకోనకు మహా పాదయాత్ర.



చిట్వేలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:
పెంచలకోనకు ఆరవ మహా పాదయాత్రగా పుల్లంపేట మండలం నుంచి చిట్వేలి మీదుగా శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు. ఆలయ పెద్దలు కనక రుద్రమ్మ గుడి సమీపాన దేవరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి గురువారం వైభవంగా కళ్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కళ్యాణ విగ్రహాలతో పెంచలకోన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి మహా పాదయాత్రను చేపట్టారు. చిట్వేలి ప్రధాన వీధులలో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే ఉద్యమం తీవ్రతరం



ప్రొద్దుటూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త
గత సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో అధికారం చేపడితే విద్యుత్ చార్జీలను పెంచమన్న కూటమి నాయకులు అధికారం చేపట్టిన ఆరు నెలలకే విద్యుత్ ఛార్జీలు పెంచి 16 వేల కోట్లు ప్రజలపై భారంమోపారని వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక రామేశ్వరంలోని సాయిబాబా దేవాలయం నుండి పవర్ హౌస్ రోడ్డు మీదుగా విద్యుత్ కార్యాలయం వరకు రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వైసీపీ శ్రేణుల నినాదాలతో భారీ నిరసన ర్యాలీ కొనసాగింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు దాటిన ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయ లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు జడ్పీ చైర్పర్సన్ జ్యేష్టాది శారద మున్సిపల్ చైర్మన్ లు పాతకోట బంగారు మునిరెడ్డి సి ఎస్ ఖాజా మొహిద్దిన్ కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట వంశీధర్‌రెడ్డి బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు ఉప్పర మురళి రాగా నరసింహారావు వైసిపి నాయకులు నల్లదేశి జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



కడప కలెక్టరేట్ డిసెంబర్ 27 ప్రభాత వార్త
ఆర్థికవేత్తగా జీవితాన్ని ప్రారంభించి రాజకీయ నాయకుడిగా దేశాభివృద్ధికి విశేషంగా సేవలందించిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం భారతదేశానికి తీరని లోటని కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ 1991 లో భారత ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చి, ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి, దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారన్నారు. ఆయన ఆర్థిక సలహాదారుగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా, రాజ్యసభ సభ్యుడిగా ఆరు సార్లు, ప్రధాని పదవిలో దశాబ్దం పాటు భారతదేశానికి అమూల్యమైన సేవలు అందించారన్నారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ప్రార్థించారు.

# సుదర్శన్‌రెడ్డిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి



రాయచోటి డిసెంబర్ 27 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు పై దాడి చేసిన గాలివీడు మాజీ జడ్పిటిసి వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి పై రౌడీషీట్ ఓపెన్ చేసి హత్యాయత్నంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచారల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని అన్నమయ్య జిల్లా ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. ఈశ్వర్ పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పీరెడ్డయ్య ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య సిపిఐ రాయచోటి కార్యదర్శి శ్రీనివాసులు రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి పౌర హక్కుల నాయకుడు వంగిమల రమణ వడ్డెర విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్ ఉపాధ్యాయ సంఘాలు ఎన్జీవో నాయకులు కార్మిక సంఘాల నాయకులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం రాత్రి మాట్లాడారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని రాయచోటిలో జరిగిన ప్రదర్శన అనంతరం సుదర్శన్ రెడ్డి తన అనుచరులను వెంటబెట్టుకుని ఎంపీపీ సభా భవనం తాళాలు ఎంపీడీవో జోహార్ బాబును అడిగాడని అందుకు ఆయన తిరస్కరించినందుకు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సుదర్శన్‌రెడ్డిపై రౌడీషీట్ ఓపెన్ చేసి తక్షణం జైల్లో ఉంచాలని వారు డిమాండ్ చేశారు

# మహా ప్రసాదంతో ముగిసిన మహోత్సవాలు



బ్రహ్మంగారిమఠం, డిసెంబర్ 27 ప్రభాతవార్త
జగద్గురు శ్రీ విరబ్రహ్మేంద్ర స్వాముల మనుమరాలు జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి అమ్మవారి ఆరాధనా గురుపూజ మహోత్సవాలు శుక్రవారం మహాప్రసాదవిని యోగంతో ముగిసినట్లు దేవాదాయశాఖ కార్యనిర్వహనాధికారి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 22వ తేదీ నుండి ప్రారంభమైన ఆరాధన ఉత్స వాలు 27వతేది మహాప్రసాద ముతో ముగిశాయి. 6రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాల్లో ప్రతిరోజు ప్రత్యేక పూజలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఈశ్వరిదేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల వారి ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలను గ్రామోత్సవాలు, ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.